క్లుప్తంగా

సబ్సిడీ యంత్రాలు సద్వినియోగం చేసుకోండి

పీసీపల్లి: రైతు అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా వ్యవసా యాధికారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తముద్దపాడు, తలకొం డపాడు ఆర్‌బీకేలో రైతు భరోసా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా లబ్ధిదారుల జాబితా ప్రదర్శించి ఈ నెల 15లోపు తప్పులు ఉంటే సరిచేసుకోవా లన్నారు. ముద్దపాడులో వైఎస్సార్ యంత్ర సేవాపథకం కింద మంజూరైన రూ. 7,50,000 విలువ చేసే ట్రాక్టర్, పనిముట్లను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ బొర్రారెడ్డి, సర్పం చ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కంటి వెలుగు ఓ వరం



కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్ట్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి

వెలిగండ్ల: అవ్వాతాతలకు వైఎస్సార్ కంటి వెలుగు ఓ వరం లాంటిదని సర్పంచ్ టి. సురేష్ బాబు అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో శుక్ర వారం అవ్వాతాతలకు వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 55 మంది అవ్వాతాతలకు ఆప్తాలమిస్ట్ ఆఫీసర్ సుదర్శనరెడ్డి కంటి పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ టి. సురేష్‌బాబు మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్షల అనంతరం కంటి సమస్యలు ఉన్న వారికి శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు ఇస్తా మన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కోటిలింగం , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా ఆటోలు నడిపితే చర్యలు



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ శ్రీనివాసరావు

పామూరు: నిబంధనలు అతిక్రమించి లైసెన్స్ లేకుండా ఆటోలు నడిపితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కాటూరి శ్రీనివా సరావు అన్నారు. పామూరులో శుక్రవారం సీఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పలుచోట్ల ఆటోల తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భం గా ఆటోలకు లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూష న్‌తో పాటు డ్రైవర్ లైసెన్స్ లేకుండా ఉండటం , మైనర్లు ఆటోలను నడుపుతుండటాన్ని గమ నించి ఆటోలను సీజ్ చేసి డ్రైవర్లను అదుపు లోకి తీసుకున్నారు. సీఐ శ్రీనివాసరావు మాట్లా డుతూ వాహనాలకు విధిగా లైసెన్స్ ఉండి తీరాలన్నారు. వాహనాన్ని నడిపే సమయంలో మద్యం, ఇతర మత్తుపదార్థాలు సేవించి ఉంటే కఠినంగా శిక్షిస్తామన్నారు. ఆటోల్లో డ్రైవర్‌కు ఇరువైపులా డీజే నమూనాలో స్పీకర్లు, ఇతర శబ్ద కాలుష్యాన్ని ఇచ్చేవి ఏర్పాటు చేయరాద న్నారు. 5 మందిని అదుపులోకి తీసుకొని.. 5 ఆటోలను సీజ్ చేసి కోర్టులో హాజరుపరచను న్నట్లు తెలిపారు.


ప్రజలకు అందుబాటులో ఉండండి



మాట్లాడుతున్న మెడికల్ అధికారి

హనుమంతునిపాడు: ఆరోగ్య ఉపకేంద్రంలో పని చేసే ఎంఎల్ హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని డాక్టర్ మూరక ప్రతాపు రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆస్పత్రిలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు తీసుకోవాల్సిన నివా రణ చర్యలు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఎండలకు వడ దెబ్బ సోకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచలివ్వాల న్నారు. సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆస్పత్రి సిబ్బం ది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ ఈశ్వరమ్మ

హనుమంతునిపాడు: పంచాయతీ కార్యదర్శులు సచివాలయ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఇన్‌చార్జి ఎం పీడీఓ డి. ఈశ్వరమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లా డుతూ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, బాధ్యతగా పని చేయాలన్నారు. బాల్య వివా హాలు జరకుండా చూడాలన్నారు. పంచాయతీ విస్తరణ అధికారి షేక్ షెరీఫ్, ఏపీఓ వెంకటే శ్వర్లు, సిబ్బంది మధుసుదన్‌రెడ్డి, రఘురామ్, కొండారెడ్డి, శ్రావణ సంధ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నూతన విగ్రహ ప్రతిష్ఠ



హనుమంతునిపాడు: విశిష్ట అలంకరణలో మోపాడు గంగాభవాని మూల విగ్రహమూర్తి



పామూరు: వైఎస్సార్ టీఎఫ్ మాజీ గౌరవాధ్యక్షులను సన్మానిస్తున్న సత్యనారయణరెడ్డి

నందనవనం (హనుమంతునిపాడు): మండల పరిధి నందనవనం గ్రామంలో శుక్రవారం నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా జరిగింది. గ్రామంలో ఏర్పాటు చేసిన నాంచారమ్మ, పోలేరమ్మ, నాగమయ్య స్వామి, శివాలయంలో గణ పతి, పార్వతి, వేవి నందీశ్వరిని విగ్రహాలను నూతనంగా ప్రతిష్ఠించారు. హోమ పూజలు, విగ్రహ ప్రతిష్ఠ పూజలు వేద పండితుల వేద మంత్రాల నడుము నిర్వహించారు. పూజలు హోమాల అనం తరం ఆలయాల్లో పూజలు నిర్వహించి నూతన విగ్ర హాలను ప్రతిష్ఠించారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొని నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయను ఆలయ కమిటీ సభ్యులు ప్రాదేశిక సభ్యులు సూరి శెట్టి నారాయణ స్వామి దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ వైఎస్సార్ టీఎఫ్ మాజీ గౌరవాధ్యక్షులు సానికొమ్ము ఆంజనేయరెడ్డిని సన్మానించారు. ఎంపీటీసీ ఎస్. నారాయస్వామి, మాజీ సర్పంచ్ ఆకుమల్ల నాగ బ్రహ్మంచారి, మాజీ ఎంపీపీ వెల్లి శెట్టి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, గ్రామ స్తులు పాల్గొన్నారు.



పామూరు: నాంచారమ్మ గుడిలో పూజలు చేస్తున్న సత్యనారాయనరెడ్డి

రేపటి నుంచి మోపాడు గంగా భవాని తిరునాళ్ల

పామూరు: మండలంలోని మోపాడు రిజర్వాయరు వద్దగల గంగాభవానీ ఆలయంలో శ్రీగంగాభవానీ అమ్మవారి తిరునాళ్ల రేపు 14వ తేదీ ఆదివారం నుంచి 18వ తేదీ గురువారం వరకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపింది. తిరునా ళ్లలో భాగంగా రేపు 14 వ తేదీ ఆదివారం నిలుపు, 15,16వ తేదీ సోమ, మంగళవారాల్లో అమ్మవారి గ్రామోత్సవం, 17వ తేదీ బుధవారం అమ్మవారి జల దిస్థానం, గావు, రాయభారం, పాటకచేరీ, 18వ తేదీ గురువారం బండ్లు పొంగళ్లు, ఎడ్లచే బండలాగుడు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

470 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

కనిగిరి రూరల్: అక్రమంగా తరలిస్తున్న 470 బస్తాల రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. మార్కా పురం నుంచి కనిగిరి మీదుగా నెల్లూరుకు తరలి స్తున్న అక్రమ రేషన్ బియ్యం లారీని పేరంగుడిపల్లి వద్ద పట్టుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, మార్కాపురానికి చెందిన బి. వెంకటేశ్వర్లు, మరి కొందరి వద్ద నుంచి తీసుకుని నెల్లూరు కృష్ణపట్నం పోర్ట్‌కు తరలి స్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని కనిగిరి ఎఫ్‌సీఐ గోడౌన్‌లో దించారు. డ్రైవర్ నాగేంద్రరావు, బి. వెంకటేశ్వర్లుపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నట్లు ఎన్‌ఫోర్స్ మెంట్ డీటీ ఎస్‌కే షాహిదా తెలి పారు. దాడుల్లో విజిలెన్స్ సీఐలు పీవీబీ సుబ్బా రావు, ఎస్. రాఘవరావు, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు పాల్గొన్నారు.



రేషన్ బియ్యం లారీని పట్టుకున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

పంట నష్టం 283 హెక్టార్లు

కనిగిరి రూరల్: జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు సుమారు 197 ఎకరాలు పంటనష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా తయారు చేసినట్లు జేడీఏ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేక ర్లతో మాట్లాడారు. పామూరు, సీఎస్‌పురం, ముండ్ల మూరు, పుల్లల చెరువు, త్రిపురాంతకం, బేస్తవారిపే ట, పుల్లల చెరువు, తాళ్లూరు మండలాల్లో పంట నష్టం అంచాను అధికారులు తయారు చేశారన్నారు. ఈ నెల 16 నుంచి 20 వరకు గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల జాబితా తయారు చేస్తామన్నారు. వాటిలో ఎక్కువగా వరి 151 హెక్టార్లు ఉన్నట్లు వివ రించారు. అలాగే సీహెచ్ గ్రూపులకు వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద జిల్లాలో 197 యూనిట్లు త్వరలో పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 40 శాతం సబ్సిడీపై సీహెచ్‌సీ గ్రూపులకు ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. యూనిట్‌లో ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు అందచేస్తామని తెలిపారు. కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లోని ఆరు మండ లాల్లో 29 యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. ఏడీఏ ఈ వెంకట రమణ తదితరులున్నారు.



మాట్లాడుతున్న జేడీఏ

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

వెలిగండ్ల: దౌర్జన్యం చేసి కొట్టి కులం పేరుతో దూషిం చాన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయిన సం ఘన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. వెలిగండ్ల ఎస్సీ కాలనీకి చెందిన వీఆర్యే తాతపుడి సత్యానందం తన పొలంలో పని చేసుకుంటున్నాడు. ఆదే గ్రామానికి చెందిన వ్యక్తి గోరిగే ప్రసాద్ ఈ పొలం తనదని.. ఎవడివి రా నువ్వు ఇక్కడ ఉన్నావంటూ కొట్టి గాయ పర్చాడు. అలాగే కులం పేరు పెట్టి దుర్భాష లాడాడు. బాధితుడిని 108 వాహనం ద్వారా ఒంగోలు హాస్పటల్ తరలించి చికిత్స నిర్వహి స్తున్నారు. గోరిగే ప్రసాదుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై మహేష్ కుమార్ తెలిపారు.

రెండో కేసు నమోదు

గోరిగె ప్రసాదు తన పొలంలో ఉండగా వీఆర్యే తాతపుడి సత్యానందం పొలం నాదని నీవు ఎవడిరా నా పొలంలో ఉండటానికి అని దౌర్జన్యం చేసి దుర్భా షలాడి తిట్టి కొట్టినట్లు గోరిగే ప్రసాదు.. తాతపుడి సత్యానందం పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ప్రసాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అంగన్‌వాడీ హెల్పర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

కందుకూరు అర్బన్: కందుకూరు అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల యానాదిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్‌గా పనిచేస్తూ డ్యూటీలో ఉండి హఠాత్తుగా గుండెపోటుతో మరణించిన నల్ల బోతుల సంధ్యారాణి కుటుంబాన్ని ఆదుకోవాలని శుక్రవారం స్థానిక ఐడీసీఎస్ కార్యాలయంలో ఎదు రుగా సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె. రెహనా బేగం మాట్లాడుతూ అధికారుల పని ఒత్తిడి కారణంగానే సంధ్యారాణి మరణించింది తప్ప మరో కారణం లేదని పేర్కొన్నారు. అర్బన్ సీడీపీఓ ఇప్పటి వరకు సంధ్యారాణి కుటుంబాన్ని పరామర్శించకపోవడం సిగ్గుచేటన్నారు. మట్టి ఖర్చులకు రూ. 20 వేలు, ఆమె కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అం జమ్మ, యూడీసీ పద్మజలకు వినతి పత్రం అందజే శారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎస్.కె. సల్మా, శేషమ్మ, ఎస్‌డీ గౌస్‌బాషా, వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వూరి జాన్, అనూ రాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

అడ్మిషన్‌ల కోసం అధ్యాపకుల ప్రచారం



విద్యార్థులకు రిజల్ట్ ప్రచార పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పామూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రయి వేటు కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధిం చాయని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ గుత్తి వెంకట రమణయ్య అన్నారు. వచ్చే జూన్ నెల 1 నుంచి ప్రారంభంకానున్న 2023-24 విద్యాసంవత్సరంలో ఇంటర్‌మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో విద్యార్థుల చేరిక కోరుతూ పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణయ్య, అధ్యాపకులు శుక్రవారం క్యాంపెయి నింగ్ నిర్వహించారు. చింతలపాలెం, వగ్గంపల్లె గ్రామాల్లో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల నివాసాలకు వెళ్లి అడ్మిషన్లు పొందాలని కోరారు.

పేదలందరికీ సొంతిళ్లు



సింగరాయకొండ- ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పిస్తున్న వరికూటి అశోక్‌బాబు

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: ప్రతి పేదవాని సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని, ఆయన కల సాకారం అయ్యేందుకు అధికారులు, ప్రజలు సహకరించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ.. మండలంలో 3,956 ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా 2,722 ప్లాట్లలో గృహ నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. 1,600 ప్లాట్లలో గృహ నిర్మాణాలకు నిధులు మంజూర య్యాయన్నారు. ఇళ్లు కట్టుకోవడానికి ముందు కురాని 522 మంది పట్టాదారులకు రెవెన్యూ అధికా రులు నోటీసులిచ్చారని, పనులు ప్రారంభించకుం టే ఇళ్ల పట్టాలు రద్దు చేస్తారని చెప్పారు. జగనన్న కాలనీల్లో 40 శాతానికి పైగా ఇళ్లనిర్మాణాలు పూర్తయితే ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తుంద న్నారు. ఆర్థిక భారంతో ఇళ్లు కట్టుకోలేని వారు ప్రభుత్వం చేసే ఆర్థిక సహాయంతోపాటు అదనంగా రూ.60 వేలు లేదా లక్ష రూపాయలు చెల్లిస్తే కాం ట్రాక్టు పద్ధతిపై ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి కాం ట్రాక్టర్లు ముందుకు వస్తున్నారన్నారు. స్త్రీనిధి, డ్వాక్రా, ఐఐపీఎల్ బ్యాంకు రుణాల గురించి వివరిం చారు. ఎంపీపీ కట్టా శోభారాణి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, మండల ప్రత్యేకా ధికారి పి.చంద్రశేఖరరెడ్డి, గృహనిర్మాణశాఖ ఈఈ పెరుగు శ్రీనివాస్‌ప్రసాద్, పంచాయతీరాజ్ డీఈ రవి బాబు, ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, డీటీ తన్నీరు వెంక టేశ్వరరావు, ఏపీఓ సుధాకరరావు, ఏపీఎం డి.జయ రాజ్, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బా రావు, మండల, గ్రామ స్థాయి అధికారులు, పెద్ద సంఖ్యలో ఇళ్ల స్థలాల లబ్ధిదారులు పాల్గొన్నారు.



హాజరైన జగనన్న కాలనీల లబ్ధిదారులు

రీసర్వేతో భూసమస్యలకు పరిష్కారం

లింగసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీసర్వేతో భూసమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ సుధాకరరావు శుక్రవారం చెప్పారు. మండలంలో విశ్వనాథపురం, తూర్పురాజుపాలెం గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు భూముల సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముందుగా డ్రోన్‌తో సర్వే నిర్వహించగా వచ్చిన మ్యాపు ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తహసీల్దార్ మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో రోవర్ ద్వారా సర్వే చేసి భవిషత్‌లో రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా హద్దురాళ్లు వేస్తామన్నారు.

ఉత్తమ సర్పంచ్‌గా మన్నం వెంగమ్మ



కొండసముద్రం గ్రామ సర్పంచ్ మన్నం వెంగమ్మ

వలేటివారిపాలెం: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అవార్డులు ఎంపికలో భాగంగా కందుకూరు నియోజకవర్గ పరి ధిలోని 2022-23 సం వత్సరానికి వలేటివారి పాలెం మండలం కొం డసముద్రం గ్రామ సర్పంచ్ మన్నం వెంగమ్మ ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికై ంది. అభివృద్ధి ప్రణాళికలు రుపొందించి నిధులను సక్రమంగా వినియోగించిన పంచాయతీల్లో గాను కొండసముద్రం గ్రామ పంచాయతీ ప్రథమ స్థానం దక్కించుకుంది. సర్పంచ్ వెంగమ్మ మాట్లాడుతూ కార్యదర్శి సమన్వయంతో గ్రామ సమగ్ర అభివృ ద్ధికి ప్రణాళిక రుపొందించారని ఆమె పేర్కొన్నారు. ప్రథమ అవార్డు కింద పంచాయతీ ఖాతాకు ప్రభుత్వం 50 వేలు జమ చేసిందని పేర్కొన్నారు. పంచాయతీలో జరిగిన పనులకు సహకారం అం దించిన స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రె డ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వ్యక్తిపై దాడి.. తీవ్ర గాయాలు



దాడితో తీవ్రంగా గాయపడిన సుధాకర్ రెడ్డి

గుడ్లూరు: గొడవకు పరిష్కరించడానికి వెళ్లిన వైఎ స్సార్ సీపీ నాయకుడిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని అమ్మవారిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన వీరగంధం శ్రీరా ములు, బిజ్జం రఘురామిరెడ్డి స్థలం విషయంలో గొడవ పడుతుండగా విషయం తెలుసుకున్న గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు బిజ్జం సుధాకర్‌రెడ్డి అక్కడికి వెళ్లి ఇరువురితో మాట్లాడుతూ సమస్యను పరిష్కరించుకోవాలని చెబుతుండటంతో శ్రీరా ముల కుమారుడు శేషయ్య.. సుధాకర్‌రెడ్డిపై దాడి చేశాడు. దీంతో తలపై తీవ్ర గాయాలు కావడంతో సుధాకర్‌రెడ్డి కందుకూరు ఏరియా వైద్యశాలకు బం ధువులు తరలించారు.

జగనన్న లేఔట్‌లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

జరుగుమల్లి(సింగరాయకొండ): జగనన్న లేఔట్‌లో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎం పీడీఓ రామకృష్ణ అధికారులకు సూచించారు. జరు గుమల్లి మండలం నందనవనం గ్రామ సచివాల యంలో శుక్రవారం హౌసింగ్ డే సందర్భంగా అధి కారులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ రామ కృష్ణ మాట్లాడుతూ.. గ్రామంలో రెండు లేఔట్లలో 52 పట్టాలు ఇచ్చామని, ఒక చోట ఇళ్ల నిర్మాణాలు ఆశాజనకంగా ఉన్నాయని, రెండో చోట ఒక్క ఇంటి నిర్మాణం కూడా ప్రారంభం కాలేదన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోతే పట్టాలు రద్దు చేస్తామ న్నారు. ఏపీఎం భాగ్యలక్ష్మి, ఏపీఓ నాగరాజు, గ్రామస్థాయి అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అన్య పదార్థాలు లేని బేళ్లు వేలానికి తేవాలి

టంగుటూరు: రైతులు పొగాకు బేళ్లలో అన్యపదా ర్థాలు లేకుండా, నాణ్యమైనవి మాత్రమే వేలం కేం ద్రానికి తీసుకురావాలని, అలాగే బేళ్లు 150 కేజీలకు మించితే తిరస్కరణకు గురవుతాయని నిర్వహణా ధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం ఎం.నిడమానూరు గ్రామానికి చెందిన రైతులు 1095 బేళ్లు తీసుకురాగా 1064 కొనుగోలయ్యాయి. గరిష్ఠ ధర కేజీ రూ. 200 కాగా, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.199.02 పలికింది. వేలంలో మొత్తం 22 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీని వాసరావు తెలిపారు.

పచ్చిరొట్ట విత్తనాలతో భూమి సారవంతం

- వ్యవసాయ శాఖ ఏవో మోహన్‌రెడ్డి

కొత్తపట్నం: ఖరీఫ్ సీజన్ మొదలైందని, తొలకరి జల్లులకు పచ్చిరొట్ట విత్తనాలు వేయడం వలన భూమి సారవంతం అవుతుందని వ్యవసాయ శాఖ ఏవో మోహన్‌రెడ్డి రైతులకు సూచించారు. కొత్తపట ్నంలోని రైతు భరోసా కేంద్రంలో వీఏఏలు, వీహెచ్‌ఏ లతో పచ్చిరొట్ట ఎరువులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకోవడం ద్వారా సేంద్రియ కర్బనం పెంపొందించుకోవా లన్నారు. తద్వారా వేయబోయే ప్రధాన పైరులో నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువుల వాడకం తగ్గించుకుని భూసారాన్ని కాపాడుకోవచ్చన్నారు. చీడపీడలు ఆశించకుండా నాణ్యమైన దిగుబడులు సాధిస్తారని వివరించారు. ప్రతి రైతు పచ్చిరొట్ట ఎరు వులు తప్పనిసరిగా భూమిలో ఎద పెట్టాలని సూచిం చారు. దీనికిగానూ రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయి తీపై పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము, పిల్లిపె సర సరఫరా చేస్తోందన్నారు. మండల పరిధిలోని 15 రైతు భరోసా కేంద్రాలకు జనుము 57 క్విం టాలు, పిల్లిపెసర 14 క్వింటాలు, జనుము 2 క్విం టాల విత్తనాలు కేటాయించారని చెప్పారు. కావా ల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులతో ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేం ద్రాల్లో ఉన్న వీఏఏలు, వీహెచ్‌ఏలను సంప్రదిం చాలని సూచించారు. పిల్లిపెసర కేజీ రూ.97 కాగా, 50 శాతం సబ్సిడీపోను రూ.48 చెల్లించాలని, జనుము రూ.84 ఉండగా, రూ.39 చెల్లించాలని, జీలుగ రూ.79 కాగా రూ.42 చెల్లించి విత్తనాలు తీసుకోవచ్చని ఏవో వివరించారు.

14న చేజర్లమ్మ తిరునాళ్లు

ఒంగోలు రూరల్: మండలంలోని చేజర్లమ్మ తిరు నాళ్ల సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు ప్రతిరోజూ సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త మండలి సభ్యులు తెలిపారు. అందులో భాగంగా శుక్ర వారం మద్విరాట్ పోతులూరి వీరబ్రహేం ద్రస్వామి నాటకాన్ని ప్రదర్శించారు. చివరి రోజైన 14వ తేదీ తిరునాళ్లు నిర్వహించనున్నారు. తిరునాళ్లలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివా సరెడ్డి సహాయ సహకారాలతో ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయ కుల ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభ, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి ఆధ్వర్యంలో మరొక విద్యుత్ ప్రభ ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు ప్రభలపై ప్రముఖ ఆర్కెస్ట్రా వారు సం గీత విభావరి నిర్వహించనున్నారు. ఒంగోలు డిపో నుంచి చేజర్లకు ప్రత్యేక బస్సులు నడిపేం దుకు ఏర్పాట్లు చేశారు. కరవది బస్టాండ్ నుంచి సుమారు 50 ఆటోలను భక్తుల కోసం ఉచితంగా నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. ఒంగోలు తాలూకా పోలీసుస్టేషన్ సీఐ రాంబాబు ఆధ్వర్యం లో బందోబస్తు నిర్వహించనున్నారు.

రేపు వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

సింగరాయకొండ: స్థానిక ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో ఈనెల 14వ తేదీ ఆదివారం రాత్రి వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు రాయి కొండలరావు తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు వెంకటేశ్వర భక్త బృందంతో కోలాట ప్రదర్శన ఏర్పాటు చేశామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సింగరాయకొండ: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శని వారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాంబశివరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శుక్ర వారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్‌మేళా

ఒంగోలు టౌన్: స్థానిక డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం నిర్వహిం చిన జాబ్‌మేళాలో 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పీవీఎల్ఎన్ శివప్రసాద్ తెలిపారు. చెన్నయ్‌కి చెందిన హెచ్‌ఎల్ మండో ఆనంద్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థు లకు ఇంటర్వ్యూ నిర్వహించిందని తెలిపారు. కాలేజీ స్థాయిలో ఆన్‌లైన్ విధానం ద్వారా నిర్వహించిన రాత పరీక్షలో ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ విద్యా ర్థులతో పాటుగా వివిధ కాలేజీల విద్యార్థులు కూడా పాల్గొన్నారని, ఈ ఇంట ర్వ్యూలో డీఏ పాలిటెక్నిక్ కాలేజీకి చెందిన 9 మంది, ఎస్‌యూవీఆర్ పాలిటెక్నిక్ (ఉమెన్స్) కి చెందిన ఆరుగురు విద్యార్థినులు, గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీకి చెందిన నలుగురు విద్యార్థులు ఎన్నికయ్యారని తెలిపారు.

30న పాండన్న స్థూపావిష్కరణ



సమావేశంలో పూర్వ విద్యార్థులు

కందుకూరు అర్బన్: శ్రీకాకుళం పోరాట యోధుడు కం దుకూరు ప్రాంతంలో ప్రజా పోరాట చైతన్య స్ఫూర్తి కామ్రేడ్ పాండన్న (తిరుమలశెట్టి పాండురంగారావు) స్మారక స్థూపావిష్కరణ జయప్రదం చేయాలని కావలి పూర్వ విద్యార్థులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ పార్కులో సమావేశం నిర్వహించారు. కం దుకూరు మండలం పలుకూరులో ఈనెల 30న పాం డన్న స్థూపావిష్కరణ జరుగుతుందని, ఆయనతో సామాజిక, రాజకీయ పరిచయమున్న ప్రజలందరూ పాల్గొని ఘనంగా నివాళులర్పించాలని కోరారు. పాపన్న, పోతురాజు, హరిబాబు, చిరంజీవి, కోటిలిం గం, బండి గోవిందయ్య, దార్ల నరసింహం, మెండ వెంకట్రావు, ధన్యాసి మాల్యాద్రి, షేక్. అబ్దుల్లా, మధు, మోహన్‌రావు పాల్గొన్నారు.